
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం, 13 జూన్ 2024 , పేజీలు : 03

## నాటు సారా విక్రయిస్తున్న వారిపై

## ఎక్సైజ్ అధికారుల దాడులు పలువురు అరెస్ట్



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12 :**

కామారెడ్డి జిల్లా ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవీందర్ రాజు ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సెస్ స్టేషన్ సిబ్బంది బుధవారం మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో నాటుసార స్థావరాలపై దాడులు నిర్వహించారు. లీటర్ల నాటు సారా లభ్యం అయింది. అతని విచారించగా సోమార్పేట్ కు చెందిన మాలోత్విన దగ్గర ఇంటిలో సోదాలు నిర్వహించగా అక్కడ ఐదు లీటర్ల నాటుసారా లభ్యం అయింది. ఆమె నాటుసార తయారీకి బెల్లం గుగులోత్ దేవేందర్ దగ్గర కొనుగోలు చేసినట్టు తెలిపింది. ఈ ముగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గతంలో బైండోవర్ అయిన కూడా మళ్లీ నాటుసార తయారుచేసి నెమలిగుట్ట తండాకు చెందినవారు ఉల్లంఘించిన కారణంగా జరిమానా విధించినట్లు తెలిపారు. తయారీ చేసిన అమ్మిన వాటి తయారీకి ముడి సరుకులు అందించిన కూడా కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ విజయకుమార్ తెలిపారు .ఈ దాడుల్లో ఎస్ఐ విక్రమ్ సిబ్బంది సిద్ధిరాములు, ఆంజనేయులు, రమ శ్రీరాగ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12**

ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు



ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవి సింగ్, మండల కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, జయ ప్రదీప్ పాల్గొన్నారు.

## తోటి మున్నూరు కాపులనే వెలివేసిన విషయంలో పావులు కదుపుతూ

## తెరవెనుక రాజకీయానికి పాల్పడుతూ.......

- మున్నూరు కాపు సోదరులతో తప్పుడు పనులు చేయించే క్రమంలో సూర్య విలేకరిపై కొనసాగుతున్న ఒత్తిడిల పరంపర

అయినా ఒత్తిడిలకు తలగకుండా ఉండడంతో మరో భారీ అక్రమ స్కెచ్ కు శ్రీకారం సదరు పడి సభ్యులను ఇంటింటిక తిరుగుతూ మరి ప్రతి ఒక్కరూ పోలీస్ స్టేషన్కు ర్యాలీగా వెళ్లి సూర్య విలేకరిపై పెద్ద మొత్తంలో కక్ష సాధింపులు చేపట్టాలని ఉద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదుల ఏ వన్ నిందితుడుగా పేర్కొన్న వ్యక్తి తోటి మున్నూరు కాపులను తప్పుదోవ పట్టించేందుకు సన్నద్ధం

- మఠాధిపతితో ప్రత్యేకంగా ఫోన్లు చేయించి మరి ఇబ్బందులకు గురి చేసే తరహాలో ప్రయత్నం
- తోటి మున్నూరు కాపులు వాడియోజనానికి మిమ్ములని పావులుగా వాడుకుంటున్నాడు అన్న విషయం ఇకనైనా గుర్తించండి మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా మండల స్థాయి కార్యవర్గాలు ఇకనైనా మేల్కోండి.
- సభ్య సమాజం తలదించుకునేలా మన మున్నూరు కాపుల కు మాట వచ్చేలా స్వార్థ ప్రయోజనాలతో వసూళ్లు చేసిన వైనంపై బహిరంగ విచారణ చేసి ఈ చర్యలకు పూనుకున్న వ్యక్తిని గ్రామ బహిష్కరణ చేయండి.
- ముక్తకంఠంతో రంగంలోకి దిగి ఎవరి తప్పులు ఉన్నాయో నిజానిజాలు నిర్ధారించి చర్యలు తీసుకోండి.

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12**

ఇటీవల బుధవారం ప్రచురితమైన మున్నూరు కాపు సభ్యుల వెలివేత కథనానికి స్పందించిన పలువురు మున్నూరు కాపుల్లో అలజడి మొదలైంది. ఈ విషయంలో ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు నిర్ధారించాల్సింది పోయి తప్పుడు పనుల నొక్కు పాల్పడే వాడిని వెనకేసుకొని వాడు ఇచ్చే తప్పుడు సలహాలను పాటిస్తూ సూర్య విలేకరిపై ఒత్తిడి పెంచే క్రమంలో సూర్య విలేకరి పైనే నాన్బెలబుల్ కేసులు పెట్టించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తూ స్థానిక ఎస్సై పైనే తీవ్రంగా ఒత్తిడిలకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక ఎస్సై న సూర్య మేజర్ న్యూస్ తనకు గురైన అన్యాయాన్ని చేదు నిజాన్ని స్థానిక ఎస్సై మోహన్ రెడ్డిని సంప్రదించే క్రమంలో తాను మీకు ఎవరు అన్యాయానికి గురి చేశారు . వారి పేర్లను ఇవ్వండి నేను వారిని పిలిపించుకుని మాట్లాడి మీ సమక్షంలోనే అవసరమైతే మిమ్ములను సైతం పిలిచి విచారణ చేస్తానంటూ అభయమిచ్చి పంపిన విషయాన్ని తెలుసుకున్న సదరు ఫిర్యాదులో ఏవన్ గా పేర్కొన్నటువంటి అక్రమార్కుడు తోటి మున్నూరు కాపులను మళ్లీ తప్పు దోవ పట్టించేందుకు అందరినీ తప్పుడు మాటలతో ఏకం చేసి పెద్ద ఎత్తున నవ యువకులను సైతం పోలీస్ స్టేషన్ వరకు తరలించి ఒత్తిడి చేసిన క్రమంలో స్థానిక ఎస్సై మోహన్ రెడ్డి తాను ఈ విషయంలో తల దూర్చలేనని ఇది అతి సున్నితమైన విషయమని ఏదైనా ఉంటే మీరు మీరు ఎవరి తప్పేప్పులు ఉన్నాయో గుర్తించుకొని రండి నేను ఫిర్యాదు చేసిన వ్యక్తిని సైతం నా తరఫునుంచి వేచి చూసే ధోరణి అవలంబించాలని ఆదేశిస్తాను ఆ ప్రయత్నాలు చేయండి అన్నా కాని పట్టు పట్టిన సదరు ఏ వన్ అక్రమార్కుడు ఏకంగా మఠాధిపతినే సూర్య మేజర్ న్యూస్ కు ప్రత్యేకంగా చరవాణిలో సంప్రదింపులు జరిపించి ఒక దశలు పరోక్ష నిస్సహాయ చర్యలకు పాల్పడడం గమనించదగ్గ విషయం. సదరు మఠాధిపతి సోమలింగ శివాచార్య సూర్య మండల మాట్లాడుతూ ఈ విషయం ఎవరు తెగేదాకా లాగకండి ఓ రెండు రోజుల్లో ఊరి పెద్దలుగా తమ పేరు చెప్పుకొని ఈ దురాగతలకు పాల్పడుతున్న మాటల్లో ఎంతవరకు నిజానిజాలు ఉన్నాయో నిర్ధారణ చేస్తామని, అవసరమైతే అందరిని ఒకచోట సమావేశపరిచి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని అభయమిచ్చారు.


## బిచ్కుంద మైనారిటీ గురుకులాల్లో

## ఉద్యోగ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం.

### ప్రిన్సిపాల్ అసదుల్ల

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12**

బిచ్కుంద లోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించేందుకు మరియు స్టాఫ్ నర్స్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అసదుల్ల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్ పోస్టుకు పీజీ ఇంగ్లీష్ బి. ఇడి చేసినవారు అర్హులని, స్టాఫ్ నర్స్ పోస్టుకి బి.యస్సి నర్సింగ్/జి.యన్.యం చేసిన వారు అర్హులు అని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20 వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు 94410 27902 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



బిక్కనూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:
ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నారులకు ఇచ్చే టీకాలను పరిశీలించారు. చిన్నారులకు సమయానికి టీకాలు వేయించాలని బాలింతలకు సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం పెద్ద మల్లారెడ్డి, అయ్యవారిపల్లి, కాచాపూర్, లక్ష్మీ దేవునిపల్లి గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాలలో ఉన్న కంపోస్ట్ షెడ్యూలను పరిశీలించారు. అనంతరం మిషన్ భగీరథ సర్వే చేస్తున్న సిబ్బందిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు దయాకర్, లక్ష్మి, రేణుక, సుమలత సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన నేషనల్ బృందం

లింగంపేట్, జూన్ 12 సూర్య,మేజర్ న్యూస్
లింగంపేట్ మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను బుధవారం ఎన్సిఓఈ జాతీయ బృందం సందర్శించారు. లింగంపేట్ 1,2, పోల్కంపేట్ 2 అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎదుగుదల ఎత్తు, బరువులు పరిశీలించారు.తీవ్ర లోప పోషణ తో బాధపడుతున్న పిల్లల మెరుగు పరుచుటకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్, ఎస్,ఎఫ్,పి కార్యక్రమం గురించి పిల్లల తల్లిదండ్రులను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసు కున్నారు. పిల్లలను ఎత్తు, బరువును పరిశీలించారు.పిల్లల పోషన పట్ల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించారు.ఎన్,సి,ఓ,ఈ,జాతీయ బృందం డా"అల్కామధుర్, రేష దేశాయ్, గితిక గోవాల్, ఎల్లారెడ్డి



ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సిడిపిఓ సరిత, సూపర్వైజర్లు స్వరూప రాణి, లత, భారతి, యూనిసెఫ్, ఎస్,ఎస్,ఎఫ్,ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గోహత్య కేసులో ఇద్దరి వ్యక్తులకు 50 రోజుల కఠిన కారాగార శిక్ష.

రుద్రూర్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12
రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం కాలనీ, జేయన్సీ కాలనీకి చెందిన గైని కృష్ణ, ఎండి హైమద్ ఖురేషి ఇద్దరు వ్యక్తులు 1 7 మర్చి 2017 రోజున అర్ధరాత్రి ఒక ఆవును చంపుతుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి భయంతో పారిపోయే ప్రయత్నం చేశారు. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ రవికుమార్ పట్టుకోవడానికి ప్రయత్నించగా వాళ్ళ అక్కడి నుండి పారిపోయారు . ఈ విషయంలో రుద్రూర్ గ్రామస్తులు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా క్రైమ్ నెంబర్ 45/2017, 429 ఐపీసి, సెక్షన్ 5 అఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ ప్రెవేన్షన్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. కేసు విచారించినా మేజిస్ట్రేట్ సాయి శివ అడిషనల్ జె యఫ్ సి యం బోధన్ నిందితులకు 50 రోజుల కఠిన



కారాగార శిక్ష ఒక్కొక్కరికి 1000 రూ. జరిమానా విధించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండలంలో విషాదం.. వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి

బిక్కనూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:
బుధవారం మండలంలో విషాదం చోటుచేసుకుంది. మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వేరు వేరు ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మృతి చెందారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం పెద్దమ్మ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మల్లు పల్లి గ్రామానికి చెందిన ఎస్.కె అబ్దుల్ (36) సయ్యద్ సైరా (40) అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డీసీఎం వ్యాను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రాజు (31) తాడ్వాయిలో డప్పు కొట్టేందుకు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒకే రోజు ఇతర ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందడంతో మండలంలోని జంగంపల్లి, మల్లు పల్లి గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## ట్రాన్స్ఫార్మర్లు చోరీ కాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలి

### సిఐ రవీందర్ నాయక్

ఎల్లారెడ్డి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని రైతులు పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైరు, ఆయిల్ ను గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి వేళ చోరీ చేస్తున్నందున గ్రామాలలో గ్రామ రక్షక దళాల ఏర్పాటు చేసుకొని గస్తీ తిరగాలని సీఐ రవీందర్ నాయక్ అన్నారు. విద్యుత్ శాఖ సహాయ సహకారాలు తీసుకొని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని సీఐ రవీందర్ నాయక్ అన్నారు.



## మైనారిటీ గురుకులాలో ఉద్యోగ ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

లింగంపేట్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్
లింగంపేట్ మండలంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో పిజిటి సోషల్ స్టడీస్, స్టాఫ్ నర్స్ ఉద్యోగ ఖాళీల భర్తీకి అర్హత గల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటరాములు తెలిపారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.పిజిటి సోషల్ స్టడీస్ బోధించుటకు సంబంధిత సబ్జెక్టులలో పీజీ బి.ఎడ్ కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణలై ఉండాలన్నారు. స్టాఫ్ నర్స్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్ లేదా జిఎన్ఎమ్ 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఐదు శాతం మినహాయింపు ఉంటుందని



పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తిగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో జరుగుతాయని వెల్లడించారు. అభ్యర్థులు కామారెడ్డి జిల్లా వాసులై కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని అన్నారు.అర్హత ఆసక్తి గల అభ్యర్థులు తేదీ 15-06-2024,సాయంత్రం 4:30 గంటలకు లోపు దరఖాస్తులు పాఠశాలలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7995057919 ఈ ఫోన్ నెంబరు సంప్రదించాలన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం

### ఎస్సై సాయికుమార్

బిక్కనూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:
ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని ఎస్సై సాయి కుమార్ చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కానిస్టేబుళ్లు వెంకట్ రాములు సదాశివ నగర్ కి,, శ్రీనివాస్ నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు బదిలీలు కావడంతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో కానిస్టేబుల్ లు చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
గురువారం,13 జూన్, 2024

## పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైరు ఆయిల్ చోరీ.

ఎల్లారెడ్డి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్

గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి వైరు ను, ఆయిల్ ను దోచుకెళ్లిన ఘటన మండల పరిధిలోని వెల్లుట్ల పేట గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో నీ బట్టి సాయగౌడ్ వ్యవసాయ పొలం వద్ద ఉన్న 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి వైరు ను, ఆయిల్ ను దోచుకెళ్లారు. బుదవారం అటు వైపు వెళ్లిన రైతు ట్రాన్స్ ఫార్మర్ చోరికి గురైనట్లుగా గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం అందజేశారు. జూనియర్ లైన్ మెన్ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.




## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

రాజంపేట, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న యూనిఫామ్ లను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, మొత్తం 176 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం రమేశ్ బాబు, ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, ఎంఈఓ రామస్వామి, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ప్రయోజనాల కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12

పిల్లల ప్రయోజనాల కోసం చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సింధు శర్మ చేతుల మీదుగా సాధన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆగెనేస్ట్ చైల్డ్ లేబర్ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఫర్ ఆల్ ప్రాజెక్ట్ లో భాగంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి సమస్త ప్రాజెక్ట్ కో ఆర్డీనేటర్ కొప్పుల రవి మాట్లాడుతూ 0-18 సంవత్సరాలలోపు పిల్లలు గురించి చేపడుతున్న అవగాహన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హిందూ శర్మ, పోలీస్ సిబ్బంది, సాధన సంస్థ సిబ్బంది, యాక్సిస్ టు జస్టిస్ ఫర్ ఆల్ ప్రాజెక్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు

## విద్యార్థుల కోసం డ్రా తీసిన అదనపు కలెక్టర్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12

విద్య ద్వారానే సమాజంలో వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 3, 5 ,8 వ తరగతుల్లో గిరిజన బాలురు, బాలికల ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మూడవ తరగతిలో 11 సీట్లు ఉండగా 59 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐదవ తరగతిలో ఆరు సీట్లకు 68 మంది విద్యార్థులు, 8వ తరగతిలో ఐదు సీట్లకు 32 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. మొత్తం 22 సీట్లకు 159 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో 22 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జాతీయ చేనేత పద్మ సమైక్యజిల్లా కార్యదర్శిగా మామిడి విఠల్ నియామకం

### రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షుడు చింతల శంకర్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడి విట్టల్ కు నియామక పత్రం అందజేసిన రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షుడు చింతల శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., భవిష్యత్తులో సంఘానికి మంచి పేరు ప్రతిష్టకు తీసుకురావాలని, కుల బాంధవులకు మరియు కార్మికులకు కర్షకులకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేనేత అభివృద్ధికి కృషి చేసే విధంగా



అందరం కలిసి పని చేద్దామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు ,పవన్ ,సంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య సంఘాల పనితీరు సంతృప్తికరం

భిక్కనూరు, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:

మహిళా మండల సమైక్య సభ్యుల పనితీరు సంతృప్తికరంగా ఉందని, అస్సాం నుండి వచ్చిన అధికార బృంద సభ్యులు అరుణ చూటియా పేర్కొన్నారు. బుధవారం వారు మండల సమైక్య కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆర్థిక లావాదేవీల గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘాల బలోపేతం, బ్యాంకు లింకేజీ రుణాలు, మహిళలు పొందుతున్న లబ్ధి వివరాలను అడిగి మహిళా సమైక్య సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అస్సాం బృంద సభ్యులు బాసుమాతరే,భాస్కర్ చూటీస్, మీనా దాస్ శంకర్, అకితాబోరా, షబానా,సీమోలీ సోనేను, గంగ బండారి, బెనుశ్రీ దయామణి, కాశ్మీరీ రేఖ,లబాణ్యాదేవి, ఐ బి డిపియం సుధాకర్, డిఎంజి రాము, ఏపిఎం శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు రాజమణి,కార్యదర్శి విజయ,కోశాధికారి గంగలక్ష్మి,పాలకవర్గ సభ్యులు, మండల సమైక్య అకౌంటెంట్ అన్నపూర్ణ, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 12

కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ సమీపంలోని ఓ అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చి వేశారు. కేవలం ఒకే అక్రమ కట్టడం కూల్చి వేయడం సరైనది కాదని ఎమ్మెల్యే రమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలో ఉన్న ప్రజాప్రతినిధుల అక్రమ కట్టడాల్ని కూల్చి వేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ అధికారులపై కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.

